సమావేశము - VIII
వాల్యూం - V
సం. 1

వెల : రూ. 14-00
27 అక్టోబర్, 2017
శుక్రవారం,
(శక సం. 1939,
కార్తీకం - 5)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 3. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధం-1) | ... | 13 |
| 4. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు | ... | 15 |
| 5. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రములు | ... | 16 |
| 6. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 16 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ పి. బాబు మోహన్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| | | డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము - మొదటి రోజు)

## శుక్రవారం, అక్టోబర్ 27, 2017

**(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)**

**(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**

### సభా కార్యక్రమము

**MADAM DEPUTY SPEAKER:-** Please resume your seats. Now question hour.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ టి. జీవన్ రెడ్డి అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోవాలని కోరారు.)

**డిప్యూటీ స్పీకర్:-** క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడేందుకు సమయాన్ని కేటాయిస్తాను. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ టి.జీవన్ రెడ్డి, శ్రీ వంశీచంద్ రెడ్డి, శ్రీ చిన్నారెడ్డి, శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ సంపత్ కుమార్, రైతు విషయాలపై మాట్లాడేందుకు అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోవాలని కోరారు.)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### అర్చకులకు వేతన స్కేలు

ప్రశ్న నెం: 1 (2793)

సర్వశ్రీ ఒడితెల సతీష్‌కుమార్ (హుస్నాబాద్), శ్రీనివాస గౌడ్ (మహబూబ్‌నగర్), గడ్డిగారి విఠల్‌రెడ్డి (ముథోల్):- గౌరవనీయులైన గృహనిర్మాణ, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకులు, ఉద్యోగులకు వేతన స్కేళ్లను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) పై నిర్ణయం ద్వారా ప్రయోజనం పొందే అర్చకులు, ఉద్యోగుల సంఖ్య ఎంత?

గృహనిర్మాణ, దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):- అ) అవునండీ.

ఆ) మదింపు చేసిన 646 సంస్థలలో పూర్తికాలిక ప్రాతిపదికన ప్రస్తుతం పనిచేస్తున్న అర్హతగల అన్ని కేటగిరీలకు చెందిన 5625 మంది ఉద్యోగులకు పిఆర్‌సి-2015తో తులనాత్మకంగా వేతన స్కేళ్లను పొడిగించడం కోసం ప్రభుత్వం 15-09-2017 తేదీగల జి.ఓ.ఆర్.టి.నెం.577 ద్వారా ఉత్తర్వులను జారీ చేసింది.

ఇ) 5625 మంది అర్చకులు, ఉద్యోగులు.

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సర్వశ్రీ టి.జీవన్ రెడ్డి, చిన్నారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గీతారెడ్డి, పద్మావతి, భట్టి విక్రమార్క, రామ్మోహన్ రెడ్డి, వంశీచంద్ రెడ్డి, సంపత్ కుమార్, పోడియమ్ వద్దకు వచ్చి "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి", "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" అంటూ నినాదాలు చేయసాగారు.)

**శ్రీ ఒడితెల సతీష్ కుమార్:-** అధ్యక్షా, శాసనసభ ఎనిమిదవ సమావేశం, కార్తీక మాసం, శుక్రవారం రోజున అర్చకులకు సంబంధించిన అంశంపై ఈ చట్ట సభలో మాట్లాడుకుంటున్నాము. భారతదేశంలో అర్చకుల కోసం ఇప్పటి వరకు ఎవరూ చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు వారి ఆర్థిక స్థితిగతులను విచారించి, వారి కోసం సెప్టెంబర్ 15వ తేదీన, ప్రగతి భవన్‌లో వారి యోగక్షేమాలపై చర్చించి అర్చకులకు సహకారం అందించాలనే నిర్ణయానికి వచ్చారు. అర్చకులను అభివృద్ధి పథంలోకి తేవాలన్న ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా గొప్ప నిర్ణయం తీసుకున్నారనే విషయం మనందరికీ తెలుసు. అర్చకుల కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా వేదికలపై కూడా మాట్లాడడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియమ్ వద్ద నుంచి "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి", "పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి". "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" అని నినాదాలు చేయసాగారు.)

**MADAM DEPUTY SPEAKER:-** This is not fair on your part. In yesterday's Business Advisory Committee Meeting, we have taken a decision.

(అంతరాయం)

**శ్రీ ఒడితెల సతీష్ కుమార్:–** అధ్యక్షా, అర్చకుల బ్రతుకులు బాగుండాలనే ఉద్దేశంతో బ్రాహ్మణ పరిషత్తును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధికంగావెనుకబడిన బ్రాహ్మణులు బాగుండాలని వందకోట్ల రూపాయలు ఇచ్చి, ప్రభుత్వం వారిని ఆదుకోవాలనే నిర్ణయం తీసుకున్న విషయానికి బ్రాహ్మణులు ఆనందంగా వున్నారని తెలియజేస్తున్నాను. బాగా చదువుతున్న ఒక అమ్మాయి ఫారిన్ చదువులు చదివేందుకు నా వద్దకు వచ్చి స్థోమత లేదని తెలిపినప్పుడు, వారిని అధ్యక్షులు రమణాచారి గారి వద్దకు వెళ్లమని చెప్పాను. వెంటనే వారు స్పందించి రూ.20 లక్షలు బ్రాహ్మణ పరిషత్ నుంచి అందించారు. గుడికి వెళ్లినప్పుడు మనమందరం బాగుండాలని అర్చకులు ఆశీర్వదిస్తుంటారు. భారతదేశంలో హిందుత్వాన్ని ఐదువేల సంవత్సరాల నుంచి కాపాడుకుంటూ వచ్చిన అర్చకులు గుళ్లల్లో పూజలు చేసుకుంటూ, భగవంతుని సన్నిధిలో వుంటూ, హైందవ మతాన్ని పెంచుకుంటూ వచ్చిన వారు బ్రాహ్మణులని తెలియజేస్తున్నాను. శృంగేరి పీఠాధిపతులు కానీ, చిన్నజీయర్ స్వామి వారు కానీ, కంచికామకోట పీఠాధిపతులు కాని, ఉత్తరాన వున్న పీఠాధిపతులు అందరు హైందవ ధర్మాన్ని పెంపొందించాలని, అదేవిధంగా బ్రాహ్మణులకు తోడ్పాటు వుండే విధంగా చూస్తున్న సందర్భాల్ని మనం చూస్తున్నాము. గతంలో బ్రాహ్మణులకు ఎటువంటి లాభం చేకూర్చిన వారులేరు. అన్ని గుళ్లలో ధార్మిక పరిషత్‌లను పెట్టి అర్చకులకు పి.ఆర్.సి ప్రకారం ప్రభుత్వ ట్రెజరీ నుంచి వేతనాలు ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు "రైతుల అక్రమ అరెస్టులు ఆపివేయాలి". "పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి" "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి". "రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి". "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం", "దొంగల రాజ్యం దోపిడి రాజ్యం", "పోలీసు రాజ్యం". "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" నినాదాలు చేయసాగారు.)

**శ్రీ ఒడితెల సతీష్ కుమార్:–** అధ్యక్షా, 12 సంవత్సరాలపాటు వేద పాఠశాలల్లో వేదం నేర్చుకున్న వారిని ఆదుకునే దిక్కులేని పరిస్థితుల్ని మనం చూశాము. ఇటువంటి వారందర్ని ఆదుకునే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని యావత్ బ్రాహ్మణులు హర్షిస్తున్న విషయాన్ని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. ఏ సంవత్సర పి.ఆర్.సి స్కేల్‌ను అర్చకులకు అమలు పరుస్తున్నారు? ఏ పే స్కేల్‌లో వేతనాలను పెడుతున్నారు? భద్రాచలం, వేములవాడ, యాదాద్రి, బాసర, జోగులాంబ మరియు ఇతర గుళ్లలో ఏ విధంగా వేతనాలు అర్చకులకు అందిస్తున్నారు? వేద పండితులకు, సామాన్య అర్చకులకు ఏమైనా తేడా వుందా? అదేవిధంగా గుళ్లలో పనిచేసే ఇతర సిబ్బందిని ఇందులో తీసుకుంటున్నారా? ధూపదీప నైవేద్యం క్రింద 1805 గుళ్లు వచ్చాయి, మిగిలిన వాటిని ఇందులో ఎప్పుడు కలుపుతారనే విషయాలు తెలపాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(అంతరాయం)

("రైతులపై నిర్లక్ష్యం తగదు, తగదు". మేడమ్ డిప్యూటీ స్పీకర్ మీరు రైతు బిడ్డ. రైతుల బాధలను అర్థం చేసుకోండి. "రైతుల అక్రమ అరెస్టులు ఆపివేయాలి". "పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి". "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి". "రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి". "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం", దొంగల రాజ్యం దోపిడి రాజ్యం", "పోలీసు రాజ్యం". "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు పలు మార్లు నినాదాలు చేయసాగారు.)

**శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, దేవాదాయ శాఖలో నమోదు కాబడ్డ దేవాలయాల సంఖ్య 12,302. వాటిలో 3,505 దేవాలయాలకు భూములు కలవు, 646 దేవాలయాలకు ఆదాయం కలదు. ధూప, దీప, నైవేద్యం వల్ల లబ్ధిపొందుతున్న దేవాలయాలు 1805, మిగిలిన దేవాలయాలు 6,374. ఇటీవల కాలంలో దేవాదాయ శాఖ దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకుల మరియు ఉద్యోగుల డిమాండ్ మేరకు, జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.1374 జి.ఏ (క్యాబినెట్) శాఖ తేదీ 17-06-16 ద్వారా ఐదు మంది మంత్రులతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సదరు ఉప సంఘం చాలాసార్లు ఉద్యోగ మరియు అర్చకుల సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేసి చర్చించిన పిదప తమ తుది నివేదికను 13-09-2017లో అందజేయడం జరిగింది. 13-09-17లో ప్రగతి భవన్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు అర్చక ఉద్యోగుల సమావేశాన్ని ఏర్పాటు చేసి, పి.ఆర్.సి 2016ను ప్రకటించడం జరిగింది.

తదనుగుణంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.577ను, 15-9-2017న జారీ చేశారు. 646 దేవాలయాల్లో పని

**10.10**

చేస్తున్న అర్చకులు మరియు ఇతర ఉద్యోగుల వివరములను తెలియజేస్తాను. స్కేలుపై పని చేయువారు 2,427మంది, కాంట్రాక్టు కన్సాలిడేటెడ్ మరియు ఎన్.ఎమ్.ఆర్.ల క్రింద 3,190మంది, మొత్తం కలిపి 5,625 మంది ఉద్యోగస్తులు ఉన్నారు. ప్రస్తుతం వివిధ దేవాలయాల వారికి చెల్లించు వేతనాల ఖర్చు నెలకు దాదాపు ఏడున్నర కోట్ల రూపాయలు. అదే విధంగా 2015 పి.ఆర్.సి చెల్లించినట్లయితే నెలకు పదమూడు కోట్ల రూపాయలకు పైన చెల్లించాల్సి వస్తుంది. గ్రాంట్ నీడ్ క్రింద నెలకు ఆరు కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా ఇవ్వబడుతోంది. గ్రాంట్ నీడ్ క్రింద డెబ్బై రెండు కోట్ల రూపాయలు అవసరం ఉన్నది. ఆర్థిక సంవత్సరం 2017-2018 సంవత్సరంలో

యభై కోట్ల రూపాయలు ఖర్చు నిమిత్తం మంజూరు చేయడం జరిగింది. జీతాలను ధార్మిక పరిషత్ ద్వారా చెల్లించాలనీ జి.ఓ.లో సూచించడం జరిగింది. దేవాదాయ శాఖ విషయంలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా ఒక చరిత్రాత్మకమైనటువంటి నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ దేవాలయాలు నిర్వీర్యమైన సందర్భంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని, తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దాలని ఎంతో వ్యయ ప్రయాసలతో అక్కడ కార్యక్రమాలను జరుపుతున్నారు. వేములవాడ రాజరాజేశ్వరి స్వామి దేవాలయానికి నాలుగు వందల కోట్ల రూపాయలు కేటాయించారు. భద్రాచలం, బాసర, కాళేశ్వరం వంటి ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు దైవభక్తి పరులు. కాబట్టి, మన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు ఆయుత చండీయాగము చేశారు. ఎందరో మహారాజులు చేయనటువంటి చండీయాగాన్ని ముఖ్యమంత్రి గారు చేసిన తర్వాతే తెలంగాణ రాష్ట్రమంతటా బాగా వర్షాలు పడడం జరిగింది. అందువల్లే ప్రజలంతా సుభిక్షంగా ఉండగల్గుతున్నారు. ఆయుత చండీయాగం తర్వాత రెండు సంవత్సరాల్లో చెరువులు, ప్రాజెక్టులన్నీ నిండి రైతులకు బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయి. ముఖ్యమంత్రిగారి సంకల్పం నెరవేరింది. దేవాలయాల అర్చకుల యొక్క ఆశీర్వాదం అందరిపై ఉండడానికి మన ప్రభుత్వంపై భారం పడినా కూడా ఈ కార్యక్రమం నిర్వహించి, నిధులు మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి అర్చకుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

**SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta):-** Madam Deputy Speaker, at the outset, I would like to congratulate the Government for taking this historic decision of issuing orders.

اور یہ منادر کے جتنے بھی پجاری ہیں، ان کو ماہانہ پیسے دینے کے لئے جو آرڈر نکالا گیا ہے، یہ حکومت کا ایک تاریخی فیصلہ ہے جس کا ہم خیر مقدم کرتے ہیں۔ میڈم، میں ایک اور بات آپ کے ذریعہ حکومت کی نظر میں لانا چاہتا ہوں کہ ہم کو کئی representations ملے ہیں کہ کئی منادر کے بہت سارے پجاری بھی اس فہرست میں چھوٹ گئے ہیں۔ تو اگر آپ پھر سے ان کو اجازت دیں تو اور بھی اضافہ ہو سکتا ہے۔ اس تعلق سے ہمارے پاس ایک اور بھی representation آیا ہے کہ کئی منادر جو انڈومینٹ میں registered نہیں ہیں، ان کے پجاریوں کو پیسے نہیں دئے جا رہے ہیں تو اگر آپ پھر سے ایسا کوئی حکم جاری کرتے ہیں جس کے ذریعہ جو منادر انڈومینٹس میں registered نہیں ہیں، وہ اپنے آپ register کروا سکتے ہیں، اور انڈومنٹ کے ماتحت آنے کے بعد ان کو بھی یہاں سے یہ benefits مل سکتے ہیں، اس کا میں خیر مقدم کرتا ہوں، اور یہ بتانا چاہتا ہوں کہ یہ appeasement نہیں ہے، بلکہ حکومت کی جانب سے ہر کسی کو ایک نظر سے دیکھنے کی اپنے آپ میں ایک مثال ہے، تو میں اس کا خیر مقدم کرتا ہوں۔ اور اس کے ساتھ ہی ساتھ میری پارٹی کی جانب سے یہ بھی کہوں گا کہ یہی ٹی آر ایس حکومت کی جانب سے جس طریقہ سے منادر کے پجاریوں اور اینڈومنٹ کے ملازمین کے لئے جو اعلان کیا گیا ہے، اسی طریقہ سے جتنے مساجد ہیں، ان کے ائمہ اور موذنین کو بھی حکومت کی جانب سے پیسے دئے جا رہے ہیں جو پہلے نہیں دئے جاتے تھے۔ میں آپ کے ذریعہ سی ایم صاحب سے اور حکومت سے یہ مطالبہ کروں گا کہ جس طریقہ سے ان منادر کے پجاریوں کو یہ پیسے دئے جا رہے ہیں، اسی طریقہ سے سارے مساجد کے ائمہ اور موذنین کو بھی ان ہی خطوط پر اسی طریقہ سے دیا جائے گا تو یہ ایک غیر معمولی فیصلہ ہوگا۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر ضرور غور کرے گی۔

**శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట):-** అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కానీ, అంతకు ముందు నుంచి రాష్ట్రంలోని అర్చకులు అనేక సంవత్సరాలుగా పోరాటాలు, త్యాగాలు చేసి, ఈ రోజు ఈ హక్కును సాధించుకోవడం జరిగింది. ట్రెజరీ ద్వారా జీతాలు రావాలనీ, వాళ్ల కుటుంబాలకు, వాళ్లకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆనాటినుంచి వారు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. ఈ రోజు ప్రభుత్వం అంగీకరించి వాళ్లకు జీతాలు ఇస్తున్నందుకు సంతోషంగా ఉన్నది. అర్చకులు చేసినటువంటి పోరాటానికి వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం 5,627 దేవాలయాలలోని అర్చకులకు మాత్రమే జీతాలు ఇస్తున్నది. ఇంకా చాలా దేవాలయాల్లో కనీసం బ్రతకడానికి కూడా కష్టంగా ఉన్న అర్చకులు ఉన్నారు. కాబట్టి ఆ అర్చకులకు కూడా ట్రెజరీ ద్వారా జీతాలు ఇచ్చే సౌకర్యం ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేయాలి. అదే విధంగా చాలా దేవాలయాలు ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోనటువంటి పరిస్థితి ఉన్నది. ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్స్ చేసేటువంటి సిస్టమ్స్‌ని సింప్లిఫై చేసి మిగితా అన్ని దేవాలయాలను కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని, ధూప, దీప, నైవేద్యాలతోపాటు అర్చకులకు కూడా జీతాలు ఇవ్వాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అర్చకుల జీతాలను పెంచాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి):-** మంత్రిగారు చెప్పిన సమాధానం మీద గౌరవనీయ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, గౌరవనీయ కిషన్‌రెడ్డిగారు ఒక ప్రశ్నను అడగడం జరిగింది. అందులో ఇంకా కొన్ని దేవాలయాలను పరిగణనలోకి తీసుకోలేదు. వాటిని తీసుకోవాల్సిన అవసరం ఉందని అక్బరుద్దీన్ ఓవైసీగారు చెప్పారు. వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన దేశంలో సెక్యూలరిజం ఎంత బలంగా ఉన్నదో అక్బరుద్దీన్ గారి స్టేట్‌మెంట్‌లో తెలుస్తున్నది. మసీదుల్లో ఉన్నటువంటి మౌజం, ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇస్తున్నారు. వారికి కూడా ఇదే లైన్‌లో ఇవ్వాలన్నారు. ఒక హంబుల్ బిగినింగ్‌ని, గతంలో లేని దాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముందు దశలో తప్పకుండా వారి సూచనను పరిగణనలోకి తీసుకుంటానని మనవి చేస్తున్నాను. అదే విధంగా గౌరవనీయులు బిజెపి శాసనసభాపక్షనాయకులు కిషన్‌రెడ్డిగారు అర్చకులకు వేతనాలు ఇవ్వడం ముదావహమని తెలియజేశారు. వారికి ధన్యవాదాలు. మిగతా దేవాలయాలను పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు. గతంలో ఎన్నడూ లేని దాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. సహృదయంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము. ఈ శాసనసభ సమావేశాలు ముగిసే లోపే ఇమామ్, మౌజమ్‌ల గురించి మిగిలిన దేవాలయాల గురించి శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఆశా వర్కర్ల పారితోషికం పెంపు

ప్రశ్న నెం. 2 (2391)

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు), శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫా బాద్), శ్రీ గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి): – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ఆశా వర్కర్లకు ప్రభుత్వం పారితోషికాన్ని పెంచిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ పెంపుదల వల్ల ప్రయోజనం పొందిన సదరు వర్కర్ల సంఖ్య ఎంత;

ఈ) ఏవేని ఇతర రాష్ట్రాలు ఆశా వర్కర్లకు పారితోషికాన్ని పెంచాయా; అయితే, ఆ వివరాలేమిటి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శాఖ మంత్రి (డా.సి. లక్ష్మారెడ్డి):- అ) అవునండీ.

ఆ) ఆశా వర్కర్లకు 5-5-2017 తేదీ నుండి నెలకు రూ.6,000ల వరకు ప్రతిభ ఆధారిత ప్రోత్సాహకాల పెంపుదల నిమిత్తం ప్రభుత్వం 9-9-2017 తేదీ గల హెచ్ఎం&ఎఫ్‌డబ్ల్యు(డి1) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.167 ద్వారా పరిపాలక మంజూరు ఉత్తర్వులను జారీ చేసింది. సదరు జి.ఓ.ప్రకారం, 5-5-2017 తేదీ నుండి పెంచిన ప్రతిభ ఆధారిత ప్రోత్సాహకాలను చెల్లించేందుకు జిల్లా అధికారులకు విధి విధానాలను, మార్గదర్శకాలను జారీ చేయడమయింది.

ఇ) తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 27045మంది ఆశా వర్కర్లు ఉన్నారు. విధి విధానాలు, మార్గదర్శకాల ప్రకారం 5-5-2017 తేదీ నుండి అందరికి ప్రతిభ ఆధారిత ప్రోత్సాహకాలను చెల్లించడమవుతున్నది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(అంతరాయం)

10.20 ఉ. **మేడమ్ డెప్యూటి స్పీకర్: –** మీరు కూర్చోండి. మీరు ఇక్కడ ఉండి ఎల్ఓపి గారికి మైక్ ఇవ్వమంటే ఎలా ఇస్తాను? మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(పోడియం వద్దనున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులచే తిరిగి అంతరాయం)

జీవన్ రెడ్డి గారు, మీరు సీనియర్ సభ్యులు. మీరు పోడియం వద్దకు వచ్చి ఎల్ఓపి గారికి మైక్ ఇవ్వమంటే ఎలా ఇస్తారు? మీరు వెళ్లి కూర్చోండి. మీరు పోడియం వద్ద నుండి వెళ్లి మీ స్థానాలలో కూర్చోండి, ఎల్ఓపి గారికి మైక్ ఇస్తాను.

**శ్రీమతి గొంగిడి సునీత:–** అధ్యక్షా, మంత్రి గారు సమాధానమిచ్చారు. ఇంకొక చిన్న విషయం గురించి క్లారిఫై చెయ్యాలని వారిని కోరుతున్నాను. గ్రామాలలో ఎంత మంది జనాభాకు ఎంత మంది ఆశా వర్కర్లను నియమించడం జరిగింది? ఎంత మంది ఆశావర్కర్లు లబ్ధి పొందారన్న సంఖ్యను మంత్రి గారిచ్చారు. ఆశా వర్కర్లకు రూ.6000/- ఇన్సెంటివ్ ఇస్తున్నారు. ఆ డబ్బును డైరెక్ట్‌గా వారి అకౌంట్స్‌లో వేస్తున్నారా లేక ట్రెజరీ ద్వారా వారికి ఇన్సెంటివ్స్ చెల్లిస్తున్నారా? ఆశా వర్కర్స్‌కు ఇతరత్రా బాధ్యతలు ఏమైనా అప్పగిస్తున్నారా? తెలంగాణ రాష్ట్రంలోని రూరల్ ఏరియాస్‌లో అనేక మంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అందువల్ల, ప్రస్తుతం నిర్వహించే సేవలు కాకుండా, ఇతరత్రా బాధ్యతలు ఏమైనా ఆశావర్కర్లకు అప్పగిస్తున్నారో లేదో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ గాదరి కిషోర్ కుమార్ :–** అధ్యక్షా, ఆశా వర్కర్ల మెరుగైన సేవలను దృష్టిలో పెట్టుకొని, వారికిచ్చే ఇన్సెంటివ్‌ను ఆరు వేల రూపాయలకు పెంచడం నిజంగా హర్షణీయం. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జనాభా ప్రాతిపదికన ఆశా వర్కర్లు పూర్తి స్థాయిలో ఉన్నారా అని మంత్రి గారిని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఆ విధంగా లేనట్లయితే వారిని రిక్రూట్‌మెంట్ చేసే అవకాశం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి ఒక ఇష్యూ పెండింగ్‌లో ఉంది. సెకెండ్ ఏఎన్ఎంకి పదివేల రూపాయలకు మించి జీతం ఇవ్వడం లేదు. వారి జీతాన్ని ఇరవై వేల రూపాయలకు పెంచి వారి సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, కనీసం రూ.18,000/- ఇన్సెంటివ్ ఇవ్వాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. వారి శ్రమకు తగినట్లుగా వారి ఇన్సెంటివ్‌ను రూ.18,000/- పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, అకాల వర్షాలు, పంటల సమస్య గురించి చర్చించాలని మనం బీఏసీలో నిర్ణయం తీసుకున్నాము. ఈ విషయాలపై చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

సభను ఆర్డర్‌లో పెట్టండి. సభను సజావుగా జరపడం కోసం ..

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**డా.సి. లక్ష్మారెడ్డి :–** అధ్యక్షా, ఆశా వర్కర్లను భారత ప్రభుత్వం 2005లో, జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం ద్వారా నియమించడం జరిగింది. ఒక గ్రామంలో వెయ్యి మంది జనాభాకు ఒక ఆశా వర్కర్ చొప్పున నియమించడం జరిగింది. 20,730 శాంక్షన్డ్ పోస్టులకు గాను ప్రస్తుతం 20,405 మంది పనిచేస్తున్నారు. వీరికి 20 రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. మాతా శిశు సంక్షేమం, వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాలలో పాల్గొని సేవలు

అందిస్తారు. 5.5.2017 కంటే ముందు మూడు వేల రూపాయల ఇన్సెంటివ్‌ని వారికి ఇచ్చేవారు. ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో వారికిచ్చే ఇన్సెంటివ్‌ను ఆరు వేల రూపాయలకు పెంచడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో వారికి ఎక్కువ ఇన్సెంటివ్‌ను ఇస్తున్నాము. కొన్ని రాష్ట్రాలలో దానిని ఇప్పుడు పెంచే ప్రయత్నం చేస్తున్నారు. వారికి జీతం మాదిరిగా ఇచ్చే అవకాశం లేదు. కేవలం వారికి ఇన్సెంటివ్ క్రింద మాత్రమే డబ్బు ఇవ్వడం జరుగుతోంది. వారు ఎన్ని ఎక్కువ కేసులను డీల్‌చేస్తే అంత ఎక్కువ ఇన్సెంటివ్ ఇవ్వడం జరుగుతోంది.

10.30 ఉ. ఆశా వర్కర్లకు సంబంధించి ముఖ్యమంత్రిగారు పదేపదే చెబుతున్నదేమిటంటే వీరిని గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా వారికి అవసరమైన ట్రైనింగ్ ఇప్పించాలని చెప్పినందుకు ఇప్పటికే కొన్ని ట్రైనింగ్‌లు వారికి ఇప్పించి NCD(Non communicable diseases) కార్యక్రమాలకు అంటే బి.పి, షుగర్, క్యాన్సర్‌వంటి రోగాలకు కూడా రెగ్యులర్‌గా వాళ్లు అటెండ్ కావడానికి కార్యక్రమాలు రూపొందించాము. కొత్తగా చేపట్టబోయే శిక్షణా కార్యక్రమాలలో అన్ని వ్యాధులకు సంబంధించిన అవగాహన మరియు ప్రివెంటివ్ మెజర్స్ విషయంలో కూడా ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తారు. గ్రామాలలో సీజనల్‌గా వచ్చే వ్యాధులైన స్వైన్‌ఫ్లూ, డయేరియా వంటి వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపడతారు. అలాగే జిల్లాలలో ప్రత్యేకంగా వచ్చే వ్యాధులు బోదకాలు, తలసేమియా, మలేరియా వంటి వ్యాధులకు కూడా ఆశా వర్కర్లు సూచనలు ఇస్తారు. బి.పి, షుగర్ తదితర వ్యాధులకు కూడా మానిటరింగ్ చేసి మందులు ఇస్తారు.

ప్రసూతి సమయంలో బాలింతకు తోడుగా భర్త కూడా ఉండి సహజ ప్రసూతి జరగడానికి, బిడ్డలకు early breast feeding కల్పించడానికి ఆశా వర్కర్లకు శిక్షణనివ్వడం జరుగుతున్నది. గ్రామాలలో ఆశా వర్కర్లు ఫస్ట్ రెస్పాండెంట్‌గా ఉండి ప్రజలలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఇతర అత్యవసర సేవలు అందించడానికి వీలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో గత పాలకులు హెల్త్‌సెంటర్లను నిర్లక్ష్యం చేసినప్పటికీ మా ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని రంగాలతోబాటు వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి బేసిక్ స్థాయి నుంచి కూడా గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందించే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో హెల్త్ సెక్టార్ మీద, ప్రభుత్వ ఆస్పత్రుల మీద, ఆరోగ్య విషయాల మీద రాష్ట్రప్రజలందరికీ నమ్మకం పెరిగింది. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు "కేసీఆర్ కిట్" అనే ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాని ద్వారా ఆశా వర్కర్లకు పని భారం పెరుగుతున్నది. కాబట్టి వారికి ఇన్‌సెంటివ్ రూపంలో మినిమం రూ.6వేల జీతానికి తగ్గకుండా, ఇంకా ఎక్కువ పనిచేస్తే ఎక్కువ జీతం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. ఆశా వర్కర్ల పోస్టులు కొన్ని మాత్రమే ఖాళీగా ఉన్నాయి. అవసరమనుకుంటే వాటిని కూడా భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటాము.

(Continued interruptions from the Members belonging to the Congress Party)

**MADAM DY.SPEAKER:-** Sri Akbaruddin Owaisi garu.

**SRI AKBARUDDIN OWAISI:-** Madam Deputy Speaker, through you I would like to make an appeal to the Congress legislators and also to the Leader of the Opposition. I am not questioning the importance which is being felt by the Congress over the farmers' issue but, at the same time, I am sorry to say that I feel saddened to see the Congress party members agitating, even after the Government has agreed to have discussion. We have BAC today and if all the political parties agree, we can take up this issue as the first issue for discussion because we too agree that it is a very important issue. I request the Congress legislators to please come back without causing hindrance to the Question Hour.

I have been in the House for the last 20 years and there has been a practice and a decorum which is being followed. As per the decorum, whenever the Leader of the House is on his feet, no matter how much we agitate, as a mark of respect we maintain quietness and give time to the Leader of the House to speak. I am not saying 'you do not agitate' you have full right to agitate and you can agitate but, today it is Mr. K. Chandrasekhar Rao, Leader of the House and tomorrow it can be anybody. We have to show respect to the Leader of the House. I would like to make an appeal to the Congress legislators to kindly have patience. I want to come on record and say that few Members cannot take this House for ransom and they cannot dictate the Government to act upon their terms. We are also Members and our question is also being listed. We do not want our question to just go away. We want questions to come. We want discussions to happen. It is not good practice. Question Hour is very important. Once again, I appeal to the Congress Members to please come back and if they do not come back to their seats, the Government should take appropriate action and see that the House runs.

## కాంట్రాక్టు మరియు పొరుగు సేవల ఉద్యోగుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం.3 (2772)

సర్వశ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), తాటిపర్తి జీవన్‌రెడ్డి (జగిత్యాల), ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్):– గౌరవనీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వివిధ ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగ్ పద్ధతులపై ప్రస్తుతం ఎంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు;

ఆ) ఇప్పటివరకు ఎంతమంది ఉద్యోగులను క్రమబద్ధీకరించారు;

ఇ) మిగిలిన ఉద్యోగులను ఎప్పటివరకు క్రమబద్ధీకరించడమవుతుంది?

ఆర్థికమరియు ప్రణాళికశాఖ మంత్రి(శ్రీ ఈటల రాజేందర్):- అ) ప్రస్తుతం, కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికపై 18181 మంది ఉద్యోగులు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్నారు.

ఆ) 26-02-2016 తేదీగల ఆర్థిక (హెచ్ఆర్ఎం-I)శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.1లో జారీ చేసినట్టి మార్గదర్శకాలను అనుసరించి ఇప్పటివరకు 579 మంది కాంట్రాక్టు సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించడమయింది.

ఇ) 10-04-1996 తేదీ తర్వాత తాత్కాలిక/ఒప్పంద ప్రాతిపదికపై నియమింపబడిన అట్టి ఏవరేని ఉద్యోగులు (అనగా 10-04-2006 తేదీ నాటికి 10సంవత్సరాల సర్వీసును పూర్తిచేయని ఉద్యోగులు)సర్వీసులను క్రమబద్ధీకరించకూడదని గౌరవ హైకోర్టు,26-04-2017 తేదీగల 2017 సంవత్సరంలో డబ్ల్యూపి (పిల్) నెం.122లో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అందుచేత, ఈ విషయం తుది ఉత్తర్వుల కోసం కోర్టు విచారణ పెండింగులో ఉన్నది.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** వంశీచంద్ రెడ్డి గారూ!

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో చాలామంది గత మూడున్నర సంవత్సరాలుగా పర్మినెంట్ కావాలని వెయిట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎంతో సాహసోపేతంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న 22వేల మందిని పర్మినెంట్ చేస్తానని ప్రకటించినందుకు ప్రభుత్వాన్ని మేం అభినందిస్తున్నాము. ఇదే సందర్భంలో ఇతర శాఖలలో కూడా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్దఎత్తున ఉన్నారు. వీరందరిని కూడా రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నది. చాలామంది కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్ కాకుండానే రిటైర్ అవుతున్నారు. చాలామంది కాంట్రాక్టు ఉద్యోగుల పిల్లలకు పర్మినెంట్ ఉద్యోగాలు వస్తున్నాయి, కానీ వారు మాత్రం కాంట్రాక్టు ఉద్యోగాలలోనే ఉంటున్నారు. కాబట్టి వీరి గురించి మానవీయ కోణంలో ఆలోచించి ప్రభుత్వం పర్మినెంట్ చేయాల్సిన అవసరమున్నది. కేవలం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలే కాకుండా టెంపరరీ ఉద్యోగాల పేరుతో టైమ్ స్కేలు ఉద్యోగులున్నారు, డెయిలీ వేజ్ ఉద్యోగులున్నారు, కాంటింజెన్సీ, ఎన్ఎంఆర్ ఉద్యోగులున్నారు, పార్ట్‌టైం ఉద్యోగులున్నారు. ఇవే కాకుండా ఈ మధ్య కాలంలో అవుట్‌సోర్సింగ్ అనే కొత్త కాన్సెప్ట్ మీద కొంత మంది ఉద్యోగులను నియమిస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయం గురించి ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేసి టెంపరరీ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎంత మంది ఉన్నారో వారందరినీ రెగ్యులరైజ్ చేయాలి.

**10.40 ఉ.** ఉస్మానియా యూనివర్సిటి, కాకతీయ యూనివర్సిటి మరియు అగ్రికల్చర్ యూనివర్సిటీల్లో 2000 మంది టైమ్‌స్కేల్ ఉద్యోగులు ఉంటారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులను పర్మినెంట్ చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తున్న తరుణంలో ఇతర శాఖల్లో 20 నుంచి 30 సంవత్సరాలుగా పని చేస్తున్న ఎన్.ఎం.ఆర్, టైమ్ స్కేల్, డెయిలీవేజ్, పార్ట్‌టైమ్ ఉద్యోగుల గురించి కూడా ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి. విద్యుత్ శాఖలో ఒకే దఫాలో 22,000 మందిని పర్మనెంట్ చేయడమనేది చిన్న విషయం కాదు మరియు ఎవరూ ఊహించని విషయం. కావున, ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్న తరుణంలో వందల సంఖ్యలో ఉన్నటువంటి ఇతర కేటగిరీలకు చెందిన ఉద్యోగులను కూడా గుర్తించి, పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ లేదా ఇతర టెంపరరీ ఉద్యోగులను పర్మనెంట్ చేసే సందర్భంలో కోర్టులు జోక్యం చేసుకోవడం వల్ల చట్టపరమైన, న్యాయపరమైన అవరోధాలు ఏర్పడుతున్నాయి. కావున, ఈ సమస్యకు పరిష్కారంగా ఈ విషయమై అసెంబ్లీలో ఒక చట్టాన్ని తీసుకువచ్చినట్లైతే తప్పనిసరిగా న్యాయపరమైన అవరోధాలు తొలగిపోయే అవకాశం ఉంటుంది. కావున, ఈ అంశాన్ని ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ అంశాన్ని ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించాలి. వేలాది, లక్షలాది మంది ఉద్యోగులకు ఫుల్ స్కేల్ పిఆర్‌సిలు ఇస్తున్న సందర్భంలో ఇది చిన్న విషయం. అర్చకులకు కూడా మంచి స్కేలు పే ఇచ్చి వారిని రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి గారు చెప్పడం చాలా మంచి విషయం.

(మైక్ కట్ చేయబడింది)

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**SRI AKBARUDDIN OWAISI:-** Madam Deputy Speaker, this is a very important and long pending issue where contract and outsourcing employees have been demanding for regularizing their services. I also agree for the same and say that their services should be regularized.

اور اس کے ساتھ ہی ساتھ میں یہ بھی کہنا چاہتا ہوں کہ ریاست تلنگانہ بننے سے پہلے ریاست آندھراپردیش میں تلنگانہ کے ساتھ بہت ساری ناانصافیاں ہوئیں۔ ان ناانصافیوں میں مسلمانوں کے ساتھ بہت ساری ناانصافیاں ہوئیں، اور ان Outsourcing and Contract employees کو جب لیا گیا، تو اس وقت SCs, STs, BCs or minorities بول کر نہیں دیکھا گیا، بلکہ جو بھی تھے، جیسے بھی تھے، بہت سے محکمہ جات میں ان کو کام پر لے لیا گیا۔ اب جب ان کو absorb کیا جائے گا، تو میں حکومت سے مطالبہ کروں گا کہ آپ ان کو جب بھی permanent employees بنائیں گے، تو اس وقت آپ SCs, STs, BCs and minorities کو جو reservation ہو یا جو بھی ان کا حق ہے، ان کے ساتھ حق تلفی نہ ہو، وہ اپنے حق سے محروم نہ ہوں، اس کو مدنظر رکھنا چاہئے، کیونکہ یہ 18,000 میں چار فیصد کے حساب سے جو مسلمان ہونے چاہئیں، وہ اس میں نہیں ہیں۔ اس کا مطلب میں یہ نہیں کہہ رہا ہوں کہ ان کے خدمات کو regularize مت کیجئے، لیکن میں یہ چاہوں گا کہ اگر SCs, STs, BCs and minorities کا جو جائز حق ہے، اگر وہ اس میں نہیں ہے، تو اس حق تلفی کو دور کرتے ہوئے ہم کس طریقہ سے دے سکتے ہیں، اس پر بھی حکومت کو غور کرنا چاہئے، overall میں، سرکاری ملازمتوں میں ان لوگوں کے permanent ہونے کے بعد مسلمانوں کے روزگار کا فیصد گر نہ جائے، اور اگر گر جائے گا، تو پھر ایک نکتہ چینی کی جائے گی اور حکومت پر یہ الزام لگایا جائے گا کہ دیکھو، اس حکومت میں سرکاری ملازمتوں میں روزگار کا تناسب گرا ہے۔ تو میں چاہوں گا کہ حکومت اس پر بھی سنجیدگی کے ساتھ غور کرے۔ صرف اقلیتیں نہیں، اس میں SCs بھی نہیں ہیں، STs بھی نہیں ہیں، BCs بھی نہیں ہیں، تو سب کو ان کا حق ملے، یہ میں آپ سے اپیل کرتا ہوں۔

**శ్రీ చింతల రామ చంద్రారెడ్డి (ఖైరతాబాద్): -** అధ్యక్షా, విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు వర్కర్లని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నాను. భవిష్యత్తులో మిగతా శాఖల్లో కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా ఉద్యోగులను తీసుకోకుండా, రెగ్యులర్ పోస్టుల్లో రెగ్యులర్ ఉద్యోగులను తీసుకొనే విధంగా ప్రభుత్వం ఏదైనా వ్యవస్థను ఏర్పాటు చేస్తుందా లేదా వీరిని పర్మినెంట్ చేసిన తరువాత మళ్లీ ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు వర్కర్లను తీసుకొని, కొన్ని సంవత్సరాల తరువాత మళ్లీ వారిని పర్మినెంట్ చేయాలని యాజిటేషన్ చేసే విధంగా కాకుండా ఖచ్చితంగా రెగ్యులర్ ఉద్యోగులు పని చేయాల్సిన అవసరం ఉన్నచోట రెగ్యులర్ ఉద్యోగులను అపాయింట్ చేసే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉందా అనే విషయాన్ని సభకి తెలియాజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ కె. చంద్రశేఖర్ రావుః -** అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, చింతల రామచంద్రా రెడ్డి గారు ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఈ రాష్ట్రంలో పని చేసిన కాంగ్రెస్ మరియు తెలుగు దేశం ప్రభుత్వాలు ఈ దుర్మార్గమైన విధానాన్ని అవలంభించి ఉద్యోగులు అర్థాకలితో పనిచేసే దుష్టసాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. అధ్యక్షా, ఇది చరిత్ర, నేను చెప్పే కథ కాదు, రాజకీయ పరంగా చెప్పేది కాదు. అది చరిత్ర, ఆ అంశం చరిత్రలో ఉంది. మన శాసనసభలో కూడా కొంత మంది ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులును పెట్టిన సందర్భాలు ఉన్నాయి అది చరిత్ర. కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలను రూపుమాపాలని, అర్థాకలితో ఈ రాష్ట్రంలో ఎవరూ పని చేయకూడదని సిన్సియర్‌గా టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఎఫర్ట్‌ని ప్రారంభించింది. ఎవరైతే ఆనాడు అధికారంలో ఉండి ఈ ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగ విధానాలను తీసుకువచ్చారో, అవే పార్టీలు దుర్మార్గంగా కోర్టులకు, న్యాయ ప్రక్రియకు వెళ్లి దీనిని అడ్డుకునే ప్రయత్నం చేశాయి.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, గాంధీ భవన్ ముందు కాంట్రాక్టు లెక్చరర్లు ధర్నాలు చేసిన సందర్భాలని మనం చూశాము. ఆ సందర్భంగా మా ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్లను పర్మినెంట్ చేయకపోయినప్పటికీ, కనీసం సమాన పనికి సమాన వేతనం ఇచ్చి వారిని గౌరవించాలని, వారికి వేతనాలను పెంచిన విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలుసు.

సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు తెలియజేసిన విధంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు రోస్టర్ విధానాన్ని కొన్ని సందర్భాలలో పాటించారు మరికొన్ని సందర్భాల్లో పాటించలేదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా వీరిని పర్మినెంట్ చేయాల్సి వచ్చి పర్మినెంట్ చేస్తే ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని పాటించి ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు లెక్క ప్రకారం అవకాశం కల్పిస్తామని, వారికి ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వమని గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

کسی کے ساتھ ناانصافی نہیں ہوگی، اس کا میں اکبرالدین اویسی صاحب کو یقین دلاتا ہوں۔

ఎట్టి పరిస్థితుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని పాటించకుండా ముందుకు వెళ్లము. ఈ పద్ధతిలో కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ విధానాలు ఉన్నాయి.

పర్మినెంట్‌గా మరల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తీసుకుంటారా అని గౌరవ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య గారు అడిగిన అంశంలో కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అనగా, ప్రస్తుతం రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన చేస్తున్నాము. ఈ సందర్భంలో ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బంది సరిపోరు మరియు ఈ పని కేవలం రెండు, మూడు నెలల కాలం మాత్రమే ఉంటుంది. కావున, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ల దగ్గర రూ.50 లక్షలు పెట్టి, కేవలం మూడు నెలల కాలానికి మాత్రమే పని చేయించుకోవడం జరుగుతుందని, ఇంత మేరకు సాలరీ ఇస్తామని స్పష్టంగా తెలియజేసి కొంతమందిని ఉద్యోగాల్లోకి తీసుకోవడం జరుగుతోంది. ఇలాంటి సందర్భంలో కొంత మంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఆ కాలం తరువాత వారి పనిని వారు కొనసాగిస్తారు. పర్మినెంట్‌గా చేయవలసిన ఉద్యోగాల కోసం ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగులను తీసుకునే విధానాన్ని బంద్ చేస్తున్నాము.

ఈ మధ్య పోలీసు శాఖపై చర్చిస్తున్న సందర్భంలో హోమ్‌గార్డులకి సంబంధించిన సమస్య కూడా తెలిసింది. గతంలో

హోమ్‌గార్డులకు కూడా జీతాలు సరిగ్గా ఉండేవి కావు. ఉద్యమ సమయంలో నేనే లీడ్ తీసుకొని ఆనాటి ముఖ్యమంత్రి గారిపై లేబర్ యాక్ట్, మినిమమ్ వేజ్ యాక్టు క్రింద ఎందుకు కేసు పెట్టకూడదని మాట్లాడటం జరిగింది. తరువాత ఆ ప్రభుత్వం వారి జీతాలను కొంత మేరకు పెంచారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, కొంత మేరకు పెంచాము. నెలకు రూ.12,000 జీతం వారికి ఉన్నది. హోమ్‌గార్డులను పర్మినెంట్ చేసే అంశంలో అనేక న్యాయపరమైన చిక్కులు వస్తున్నాయి. కావున, భవిష్యత్తులో పోలీసు శాఖలో ఏ రిక్రూట్‌మెంట్ చేసినా, సర్వీసు అవసరం ఉన్న సందర్భంలో పర్మినెంట్ ఉద్యోగులను మాత్రమే రిక్రూట్ చేయాలని, ఈ పద్ధతిలో రిక్రూట్‌మెంట్ చేయకూడదని వారికి ఆదేశాలు ఇచ్చాము. త్వరలోనే హోమ్ గార్డులను తృప్తిపరిచే విధంగా, ఏదో ఒక విధంగా వారి సమస్యను పరిష్కారం చేస్తామని మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన విషయంలో నిరుద్యోగులకు మరియు రాష్ట్రప్రజలకు ఒక ప్రత్యేకమైన అవగాహన కలిపించే బాధ్యత శాసనసభ్యులుగా మనందరిపై ఉన్నది. దేశంలో ఉన్న ప్రజలందరికి ప్రభుత్వ ఉద్యోగాలు ప్రభుత్వం ఇవ్వలేదని నేను అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది.

10.50 ఉ. కాని, కొంత మంది పని గట్టుకుని ప్రభుత్వమే మొత్తం ఉద్యోగాలు కల్పించాలనే దుష్ప్రచారం చేసే వ్యవహారం చేస్తూ ఉంటారు. శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వాన్ని కూడా అదే విధంగా బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వమైనా, ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించ లేదు. ప్రజలకు అనేక రంగాలలో ఉద్యోగావకాశాలు లభిస్తూ ఉంటాయి. ప్రభుత్వ రంగంలో కొంత మేరకు ఉద్యోగాలు లభిస్తూ ఉంటాయి. ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో పని చేస్తున్న వారిని అర్థాకలితో ఉంచకుండా, ఆర్. కృష్ణయ్య గారి సూచన మేరకు పూర్తి స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా అధికారులు మరియు శాసన సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీ వేసి, సమగ్ర విచారణ చేసి, ప్రస్తుతం పని చేస్తున్న వారిని ఆదుకునే పద్ధతి ఏమిటి, భవిష్యత్తులో రిక్రూట్‌మెంట్ ఏ విధంగా ఉంటే సమంజసంగా ఉంటుందో అనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని సభ్యులకు హామీ ఇస్తున్నాను. ఏర్పాటు చేయబోయే సంఘంలో కృష్ణయ్య గారికి కూడా సభ్యత్వం కల్పిస్తామని మనవి చేస్తున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కి సంబంధించి సూచనలు అందజేయాల్సిందిగా శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారిని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వదు. వారి హక్కులను పోగొట్టే ప్రశ్న ఉత్పన్నం కాదని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

## పెద్ద ఎత్తున గొర్రెల పెంపకానికి ప్రోత్సాహం

ప్రశ్న నెం.4 (2799)

సర్వశ్రీ అంజయ్య ఎల్గనమోని (షాద్‌నగర్), ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి):– గౌరవనీయులైన పశుసంవర్ధక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో పెద్ద ఎత్తున గొర్రెల పెంపకాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఇప్పటి వరకు గొర్రెలను పంపిణీ చేసిన సదరు యూనిట్ల సంఖ్య ఎంత;

ఈ) ఇందు కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

ఉ) ఏవేని ఇతర రాష్ట్రాలు అట్టి పథకాలను అమలు చేస్తున్నాయా; అయితే, ఆ వివరాలేమిటి?

**పశుసంవర్ధక శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్):-**అ) అవునండీ.

ఆ) గొర్రెలను పంపిణీ చేసిన పట్టికను సభా సమక్షంలో ఉంచబడమయింది.

ఇ) 19–10–2017 తేదీ నాటికి

| | | |
|---|---|---|
| పంపిణీ చేసిన యూనిట్లు | : | 1,22,079 |
| పంపిణీ చేసిన గొర్రెలు | : | 25,63,659 |
| ఈ) 75 శాతం ప్రభుత్వ వాటా | : | రూ.1144.49 కోట్లు |
| 25 శాతం లబ్ధిదారుల విరాళం | : | రూ. 381.49 కోట్లు |

ఉ) ఇంతటి పెద్ద ఎత్తున గొర్రెల పంపిణీ పథకాన్ని ఏ రాష్ట్రం అమలు చేయడం లేదు

**ప్రశ్న నెం.2799లోని ప్రశ్న (బి) సమాధానానికి వివరణ**

పెద్ద ఎత్తున గొర్రెల పెంపకాన్ని అభివృద్ధి చేయడం అనే విషయానికి సంబంధించి శ్రీ అంజయ్య ఎల్గనమోని, ఎంఎల్ఏ మరియు ఇతర శాసన సభ్యులు ఇచ్చిన నోటీసులకు శాసన సభ ప్రశ్న నెం.2799లోని ప్రశ్న (బి) సమాధానానికి వివరణ :–

- 75 శాతం సబ్సిడీపై రూ.1.25 లక్షల యూనిట్ వ్యయంతో, 25 శాతం లబ్ధిదారుని విరాళంతో కలుపుకుని ప్రాథమిక గొర్రెల పెంపకందార్ల సహకార సంస్థల సభ్యులకు 20 ఆడ గొర్రెలు, 1 గొర్రె పొట్టేలు చొప్పున గొర్రెల యూనిట్లను ప్రభుత్వం సరఫరా చేస్తున్నది.
- పథకం వివరాలు

| | |
|---|---|
| ఎ) 20+1 గొర్రెల వ్యయం | రూ.1,11,000/- |
| బి) రవాణా వ్యయం | రూ. 6,300/- |
| సి) మేత ఖర్చు | రూ. 3,445/- |
| డి) మేత & సొడుగాటి నీటి తొట్లు | రూ. 425/- |
| ఇ) ఒక్కొక్క యూనిట్‌కు బీమా | రూ. 3,850/- |
| మొత్తం యూనిట్ వ్యయం: | రూ.1,25,000/- |

• 2017-18 మరియు 2018-19 సంవత్సరానికి రూ.5,000.00 కోట్ల అంచనా వ్యయంతో 4 లక్షల గొర్రెల యూనిట్లను సరఫరా చేసే పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

• గుర్తించిన మొత్తం లబ్ధిదారులు 718069.

లబ్ధిదారులను ఈ క్రింది విధంగా విభజించడమయింది.

జాబితా ఏ : 2017-18 సంవత్సరంలో 360098

జాబితా బి : 2018-19 సంవత్సరంలో 357971.

**శ్రీ ఎల్గనమోని అంజయ్య :-** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని కులాల జీవన విధానం మరియు కుల వృత్తుల పట్ల అవగాహన ఉన్నవారు మరియు గొల్ల, కురుముల సాధక బాధకాలు తెలిసిన వారు కాబట్టి, ఎంతో సాహసోపేతంగా ఈ బృహత్తర పథకాన్ని చేపట్టినందుకు గొల్ల కురుమ కులస్తులంతా వారికి కృతజ్ఞులై ఉంటారని తెలియజేస్తున్నాను. గొల్ల, కురుములకు ఋణం కావాల్సి వచ్చినప్పుడు వారికి ఆస్తులు, భూములు ఉంటే వాటిని తాకట్టు పెట్టుకుని మాత్రమే బ్యాంక్‌వాళ్లు ఋణాలు ఇచ్చేవారు. ఎన్.సి.డి.సి. ఇచ్చిన లక్ష రూపాయల్లో అరవై వేల రూపాయల ఋణం, ఇరవై వేల రూపాయలు మాఫీ, ఇరవై వేల రూపాయలు బెనిఫిషరీ కట్టాల్సి ఉంటుంది. ఎంత తిరిగినా ఋణాలు దొరక్క చాలా ఇబ్బందులు పడ్డారు. అది కూడా సొసైటీలో మెంబర్‌గా ఉంటేనే ఋణాలు దొరికేవి. ఈ ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ఒక వ్యక్తికి ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలతో రూ.92,750లు ఋణ మాఫీ, 31,250 బెనిఫిషరీ కట్టే విధంగా మంచి గొర్రెలను ఇచ్చే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టినందుకు వాళ్లు చాలా సంతోషిస్తున్నారు. ముఖ్యంగా మా ప్రాంతంలోని ప్రజలకు మంచి గొర్రెలు దొరికాయి. గొర్రెలను పెంచి, విక్రయించి, కుటుంబాలను పోషించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గొర్రెలను ఇచ్చింది. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని ఓర్వలేని వాళ్లు ప్రభుత్వం మీద నింద వేస్తున్నారు. వచ్చే వాటిని ఆపకండి. రాని వాటి గురించి ఏమైనా సలహాలు ఇవ్వండి. ముఖ్యమంత్రి గారిని నేను కోరేదేమంటే బీద వారి వద్ద ఉన్న పెంపుడు జంతువులు పిడుగు పడో లేక రైలు క్రింద పడో చనిపోయిన సందర్భాల్లో వారి కుటుంబాలకు కొద్దో గొప్పో ఎక్స్‌గ్రేషియా ప్రకటించి బీద వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ ఇ. రవీందర్ రెడ్డి :-** అధ్యక్షా, సామాజిక వర్గమైన గొల్ల, కురుమల వద్ద సంపద సృష్టించే శక్తి ఉంది కాబట్టి, వారికి ఇచ్చిన స్కీమ్ ద్వారా కుటుంబాలు బాగుపడతాయని, రాష్ట్రానికి కూడా మంచి ఆదాయం వస్తుందని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మొదట అనుకున్న ప్రకారం ఈ స్కీము నాలుగు లక్షల మందికే వస్తుందని అనుకున్నప్పటికీ పదహారు వేల మందికి అనుసరించబడింది. అయినప్పటికీ ముఖ్యమంత్రి గారు వెనుకంజ వేయకుండా రెండు విడతలుగా చేద్దామని సగం మందికి ప్రస్తుత సంవత్సరంలోనూ, మిగిలిన సగం మందికి వచ్చే సంవత్సరంలోనూ గొర్రెలను ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషకరమైన విషయం. ఆ మల్లన్న దేవుడే వచ్చి ఈ విధంగా మాకు ఈ పథకాలను ఇస్తున్నాడని రాష్ట్రంలోని యాదవులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నేను, విప్‌గారు, షిండే గారు స్వయంగా బీదర్, నాందేడ్ వెళ్లి మంచి గొర్రెలను ఎంపిక చేసినందుకు మా నియోజకవర్గ ప్రజలు మా ఎమ్.ఎల్.ఏలు మా గురించి మంచి గొర్రెలను ఎంపిక చేశారని చాలా సంతోష పడుతున్నారు. 20వేల కోట్ల రూపాయల ఆస్తి సృష్టించే గొప్ప కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి గారు చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ఏడు లక్షల కుటుంబాలు మాత్రమే బాగుపడతాయని అనుకుంటే కరెక్ట్ కాదు. దీని ద్వారా రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. గొర్రెల మాంసం ఎగుమతి చేసినట్లైతే ప్రభుత్వానికి మంచి ఆదాయం వస్తుంది. కొంత మంది వద్ద ఉన్న పాత గొర్రెలకు కూడా ఇన్స్యూరెన్స్ చేస్తే బాగుంటుంది కాబట్టి, అవకాశాన్ని బట్టి చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో హైవే రోడ్డు మీద జరిగిన ప్రమాదంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన 93 గొర్రెలు బస్సు క్రింద పడి చనిపోయాయి. కాబట్టి, పాత గొర్రెలకు కూడా ఇన్స్యూరెన్స్ చేసే విషయమై ఆలోచించాలని గౌరవ మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**11.00 ఉ.** గొర్రెల్ని అమ్ముకుంటున్నారని కొందరు పనికట్టుకొని చెబుతున్నారు. మా నియోజకవర్గంలో మాత్రం ఒక్క గొర్రెను కూడా అమ్మడం లేదు. కానీ, ఇచ్చిన గొర్రెలను పెంచి పోషించి వాటికి పుట్టిన పిల్లల్ని అమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటామని మా నియోజక వర్గ ప్రజలు చెబుతున్నారు.

ఇప్పటి వరకు గొర్రెలు రాని గ్రామాల్లోని గొల్ల, కురుములు మాకెప్పుడు గొర్రెలు వస్తాయనే ఆలోచనతో ఉన్నారు. అందరికి ఒకేసారి గొర్రెలు రావు, కాబట్టి వచ్చే సంవత్సరం గొర్రెలు వస్తాయనే కాన్ఫిడెన్స్ వారికి వచ్చింది. హైదరాబాదు మరియు కొన్ని గ్రామాల్లో గొర్రెలు వస్తాయో రావో అని, గొల్ల, కురుములు ఎన్‌రోల్ చేసుకోలేదు. కావున, అవకాశం ఉన్నట్లైతే వారిని ఎన్‌రోల్ చేసి వచ్చే సంవత్సరం గొర్రెల పంపిణీలో వారిని కూడా ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుందని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఈ విషయాన్ని సభ ద్వారా తెలియజేసినట్లైతే మిగిలిన వారు కూడా ఎన్‌రోల్ చేసుకుంటారని మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక సంచార పశు వైద్యశాల వాహనాన్ని అందించడం బ్రహ్మాండమైన కార్యక్రమం. మా నియోజకవర్గంలో ఎల్లారెడ్డి దగ్గర కొన్ని మండలాలు మరియు కామారెడ్డి దగ్గర కొన్ని మండలాలు ఉన్నాయి. మా నియోజకవర్గం 8 మండలాలతో విశాలంగా ఉన్నందున, అవకాశం ఉన్నట్లైతే మాకు

మరొక సంచార పశువైద్యశాల వాహనాన్ని మంజూరు చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ దుర్గం చిన్నయ్య:–** అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తుల్ని నమ్ముకున్నటువంటి గొల్ల, కురుమలు, రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పెంపకంపై ఆధారపడిన వారు ఆర్థికంగా బాగుండాలని, వారి పిల్లలు ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్‌లు కావాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి గారు వున్నారు. ఈ రోజు సభలో కూర్చుని అల్లరి చేస్తున్న పార్టీలు ఆరోజున కుల వృత్తుల్ని ధ్వంసం చేశాయి. అదేవిధంగా ఈ రాష్ట్రంలో కుల వృత్తుల్ని నమ్ముకున్న కుమ్మరులు, కమ్మరులు, చేనేత వృత్తులు, గౌడలు అందరి కుల వృత్తుల్ని ధ్వంసం చేసిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో వున్న పేద, బడుగు బలహీన వర్గాలు కుల వృత్తుల్ని నమ్ముకున్న గొల్ల, కురుమలకు చేయూతనివ్వాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి గారు ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఒక్క యూనిట్‌కి ఒక లక్షా, 25వేల రూపాయల చొప్పున 75% సబ్సిడీ అందించే విధంగా, భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ ముఖ్యమంత్రి గారు వీరిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొంతమంది మాత్రం తెచ్చిన గొర్రెలు చనిపోతున్నాయని, నష్టం వస్తోందని మాట్లాడుతున్నారు. పెట్టని, పొయ్యని తల్లి ఒక మాట ఎక్కువ చెప్పినట్టు వారు మాట్లాడుతున్నారు. మున్సిపాలిటీల్లో వున్న గొల్ల, కురుమలకు ఈ స్కీమ్ వర్తించే విధంగా చేయాలని మనవి చేస్తున్నాను. వరంగల్‌లో ఇందులోకి వచ్చిన 42 గ్రామాల వారికి గొర్రెల్ని ఇస్తున్నారా? కొంతమంది దళితులు గొర్రెలు, మేకల్ని కాచుకుని జీవనాన్ని గడుపుతున్న వారికి ఈ స్కీమ్‌ని వర్తింపజేస్తున్నారా? లేదా అనే విషయాలు తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

(పోడియమ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సభ్యులు సర్వశ్రీ సంపత్ కుమార్, చిన్నారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శ్రీమతి గీతారెడ్డి, భట్టి విక్రమార్క, వంశీచంద్ రెడ్డి, "రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" అంటూ నినాదాలు చేయసాగారు.)

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):–** అధ్యక్షా, ప్రశ్నపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం ప్రత్యేకమైన, విశేషమైన కార్యక్రమం, విజయవంతం కావాలని మేమందరం కోరుకుంటున్నాము. మేడ్చల్ జిల్లాలో వున్న అర్బన్ నియోజక వర్గాల్లో గొర్రెలకు కొట్టాలు, బర్రెలకు కొట్టాలు, పశు గ్రాసం అన్నీ వున్నాయి. కాని మా నియోజక వర్గాన్ని ఇందులో వర్తింపజేయడం లేదు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ మహానగరం కూడా పరిగణనలోకి రానటువంటి పరిస్థితి వుంది. మా శివారు నియోజకవర్గాల నుంచే సిటీకి పశు గ్రాసం వస్తున్నది. సిటీలో ప్రైవేటు పాల ప్యాకెట్లు అందుబాటులో వున్నప్పటికీ, బర్రె పాలని పిండించుకుని కొనుక్కునే సంప్రదాయం వుంది. గొర్రెల, బర్రెల పెంపకంలో అర్బన్ ప్రాంతాల్లో వున్న వారికి కూడా అవకాశం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నా నియోజక వర్గంలో వెటర్నరీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని భూమిని కూడా ఇప్పించాను, దానిని శంకుస్థాపన చేసి ప్రారంభిస్తే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:–** గౌరవ సభ్యులు వై.అంజయ్య గారు, రవీందర్ రెడ్డి గారు, దుర్గం చిన్నయ్య గారు, ప్రభాకర్ గారు, ఎక్స్‌గ్రేషియా విషయం, గతంలో వున్న గొర్రెలకి ఇన్స్యూరెన్స్ చేసే విషయం, మొబైల్ వెహికల్‌ను మరొకటి పెంచాలనే విషయాల గురించి ప్రస్తావించారు. సభ్యులు ప్రస్తావించిన అన్ని విషయాలను పరిశీలిస్తున్నాము. భారతదేశ చరిత్రను ఒకసారి గమనిస్తే, మన రాష్ట్రాన్ని మినహాయించి, కేంద్ర ప్రభుత్వం మొదలుకుని, 28 రాష్ట్రాల్లో ఇటువంటి బ్రహ్మాండమైన కార్యక్రమం లేదు.

**11.10 ఉ.** ముప్పై లక్షల మంది గొల్ల కూరుమలు మన రాష్ట్రంలో ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇంత కంటే ఎక్కువ జనాభా ఉన్నది. పరిపాలన చేసినటువంటి ప్రధానమైనటువంటి భూమికలో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఉన్నారు. గడచిన ముప్పై ఐదు, నలభై సంవత్సరాల నుండి వారికి ఉన్నటువంటి రాజకీయ అనుభవం కావచ్చు, చేతి వృత్తుల మీద ఆధారపడినటువంటి జీవితాల గురించి, వారు క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏమి చేస్తే వీళ్లు ఆర్థికంగా బలపడుతారు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా బాగుపడుతుందనే సంకల్పంతో వారు మొదటే డిజైన్ చేసుకున్నారు. సంకల్ప బలంతో చేస్తే తప్పకుండా లక్షలాది కుటుంబాలకు మేలు జరుగుతుందని వారు భావించారు. నేను కూడా 20 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో, శాసనసభలో ఉన్నాను. బడుగు, బలహీన వర్గాల వారిని అనేక సందర్భాల్లో అందరూ ఉపయోగించుకొని, మేమే ఛాంపియన్లమని చెప్పారు. 1947 సంవత్సరంలో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, కానీ, బడుగు,బలహీన వర్గాలకు, వెనుకబడిన తరగతులకు కేసిఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే స్వాతంత్ర్యం వచ్చింది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేటప్పుడు ఇన్ని వేల కోట్ల రూపాయలు ఏ విధంగా సమకూరుస్తారు, ఏ విధంగా ఈ కార్యక్రమం చేస్తారంటే ఆ రోజు ముఖ్యమంత్రిగారు ఒక్కటే మాట చెప్పారు. మీరు చూస్తుండండి, తప్పకుండా వీరిని ఆర్థికంగా బలోపేతం చేసి, వీళ్ల కుటుంబాలను పైకి తెచ్చే విధంగా మనం చేసే వరకు నిద్రపోయే సమస్యే లేదని చెప్పడం జరిగింది. గత శాసన సభలో

ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినప్పుడు, ఎక్కడ నుంచి నిధులు తెస్తారు, ఇన్ని గొర్రెలు తీసుకొని రావడం సాధ్యమౌతుందా, దీనికి మేత ఇవ్వడం సాధ్యమౌతుందా, గొర్రెలకు మెడిసిన్స్ ఇవ్వడం సాధ్యమౌతుందా, అని ఆ రోజు ఉన్నటువంటి నాయకులకు చాలా అనుమానాలు వచ్చాయి. కానీ ముఖ్యమంత్రి గారు, తప్పకుండా మనం అనుకున్నది సాధిస్తామనే కల్పనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జూన్ నెలలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ రోజు వరకు ఇరవై ఆరు లక్షల గొర్రె పిల్లలను ఈ రాష్ట్రానికి తీసుకొచ్చాము, ఇది ఒక చరిత్రని తెలియజేస్తున్నారు. ఈ మధ్యకాలంలో కర్ణాటక, మహారాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రిగారి వద్దకు వచ్చి ఈ విషయమై వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ దేశంలో ఇటువంటి కార్యక్రమం ఎక్కడా జరగడం లేదు. ఈ విషయం మేము ప్రధానమంత్రి గారికి కూడా చెబుతామని అన్నారు.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

రవీందర్‌గారు అడిగినట్లుగా, గొర్రె పిల్లలకు కావల్సినటువంటి మేత, మెడిసిన్స్ కోసం మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు దేశంలో మనుషులకు ఏ విధంగా డాక్టర్లు ఉన్నారో, జీవాలకు కూడా వంద వాహనాలు పెట్టి అందులో మెడిసన్స్‌తోపాటు, డాక్టర్‌లను సమకూర్చి వాహనాలకు 1962 అనే ఒక నెంబర్‌ను ఇవ్వడం జరిగింది. తద్వారా వాళ్లు గ్రామాలకు వెళ్లి జీవాలకు మెడిసన్స్‌ను సరఫరా చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 22సంవత్సరాల క్రితం ఎన్.సి.డి.సి. అనే కార్యక్రమాన్ని లాంచ్ చేశారు. అందరూ సొసైటీలు ఏర్పాటు చేసుకొని కళ్లకు ఒత్తులు వేసుకొని ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసినటు వంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మేత విషయంలో ఫారెస్ట్, హార్టీకల్చర్, మా డిపార్ట్‌మెంట్ ముగ్గురం కో ఆర్డినేషన్ చేసుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. గతంలో సొసైటీలకు కొన్ని ఇబ్బందులు ఉంటే, ముఖ్యమంత్రిగారు వారికి ఒక్కటే చెప్పారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సర్వే చేయించి, ప్రతి ఇంటికి వెళ్లి గొల్ల కురుమలు ఎవరైతే ఉన్నారో వాళ్లను సభ్యులుగా తీసుకోమని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేటప్పుడు ఆ కుటుంబాల్లో ఒక్కరికి సభ్యత్వం ఇస్తే చాలనుకుంటున్న నేపథ్యంలో ఆ కుటుంబాల్లో 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఇవ్వమని మన గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇటువంటి మంచి కార్యక్రమాలపై ఈ రోజు ప్రతిపక్షాలు మాట్లాడే వైఖరిని మనం చూస్తున్నాము. ఇందులో కూడా రైతులు ఉన్నారని గౌరవ సభ్యులు ఆలోచించాలి. ఈ రోజు భారతదేశ చరిత్రలోనే ఇటువంటి వినూత్నమైన కార్యక్రమాలు ఏ ప్రభుత్వాలు చేపట్టలేదు. బడుగు, బలహీనవర్గాలు, వెనుకబడిన తరగతులు, కుల వృత్తులపైన ఆధారపడినటువంటి జీవితాలన్నింటిని బాగుచేయాలన్న ఒక సంకల్పసిద్ధితో ముఖ్యమంత్రిగారు పని చేస్తున్నారు. తప్పకుండా ఈ కుటుంబాలు రాబోవు కాలంలో ఆర్థికంగా బలోపేతమై చాలా సంతోషంగా ఉంటాయని తెలియజేస్తున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువ ఆధునీకరణ

ప్రశ్న నెం.5 ( 2758)

సర్వశ్రీ వేముల వీరేశం (నక్రేకల్), నల్లమోతు భాస్కర రావు (మిర్యాలగూడ):- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రపంచ బ్యాంకు సహాయంతో చేపట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువ ఆధునీకరణ పనుల ప్రస్తుత స్థితి ఏమిటి;

ఆ) సదరు పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని ఆశించడమయింది;

ఇ) నాగార్జునసాగర్ లో–లెవెల్ కాలువ పనులలో జాప్యం జరిగిన విషయం వాస్తవమేనా?

**సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):-** అ) దాదాపు 90 శాతం పనులు పూర్తయినాయి.

ఆ) పనులన్నింటిని 2018, జులై నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

ఇ) ఎన్.ఎస్.పి కాలువల వ్యవస్థ యొక్క ఊట నష్టాలను తగ్గించాలని ఆశించడమయింది. తద్వారా ఆధునికీకరణకు వల్ల నీటిని పొదుపు చేయడమవుతున్నది. సదరు నీటిని చిట్టచివరి రీచ్‌ల వరకు పంపిణీ కాలువల ద్వారా సకాలంలో సరఫరా చేయడానికి వీలవుతుంది.

**శ్రీ వేముల వీరేశం:–** అధ్యక్షా, చారిత్రాత్మకమైనటువంటి నాగార్జున సాగర్ కాలువ ఆధునికీకరణకు సంబంధించినటువంటి చర్చ జరుగుతున్నదని మా జిల్లా రైతాంగం అంతా ఆశతో ఎదురు చూస్తుంటారు. ఇక్కడ జరుగుతున్న పరిస్థితి దురదృష్టకరంగా ఉన్నది. వరల్డ్ బ్యాంక్ నిధులతో చేపట్టినటువంటి కాలువల ఆధునికీకరణను ఎప్పుడు మొదలుపెట్టారు, మొదలుపెట్టిన తర్వాత ఎందుకు ఆలస్యం అయింది, దీనికి ఎన్ని నిధులు ఖర్చౌవుతున్నాయి, ఎప్పటిలోపు పూర్తి చేస్తారనే పూర్తి వివరాలను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. కాలువలు పూడిక తీయడం ద్వారా ఆయకట్టు ఏమైనా పెరుగుతుందా వంటి వివరాలు మంత్రిగారు తెలపాల్సిందిగా కోరుతున్నాను. 170కిలోమీటర్ల కెనాల్‌ను ఆధునికీకరణ చేయడం ద్వారా ఎంత ఆయకట్టు పెరుగుతుంది. ఆయకట్టు ద్వారా రైతాంగంలో ఎన్ని వేల

కుటుంబాలు లబ్ధి పొందుతారనే విషయాన్ని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. పనులు మొత్తం పూర్తయి ఎప్పటిలోపు రైతాంగానికి నీళ్ల ఇవ్వగల్గుతారనే పూర్తి వివరాలను తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, ఎన్.ఎస్.పి. ఆయకట్టు ఖమ్మం జిల్లాలో ఉన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరల్డ్ బ్యాంక్ ద్వారా కుడి, ఎడమ కాలువలకు ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు, మూడు జోన్ల క్రింద ఎన్.ఎస్.పి ఆధునికీకరణ పనులు చేయడం కొంత ఇబ్బందికరంగా ఉన్నది. ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్ క్రింద ఉన్న కెనాల్స్‌ను, ఖమ్మం జిల్లా సరిహద్దు క్రింద ఉన్న రెండు, మూడు జోన్స్‌కు సంబంధించిన మెయిన్ కెనాల్‌ను మనం ఆధునికీకరిస్తే నీటి వృధాను అరికట్టడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఎక్కడెక్కడ పనులు జరగడం లేదో దానికి గాను వరల్డ్ బ్యాంక్ ఇచ్చిన సమయం అయిపోయినట్లుగా చెబుతున్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద ఉన్న రెండు, మూడు జోన్ల క్రింద ఉన్న మెయిన్ కెనాల్స్‌ను ఎప్పుడు ఆధునికీకరిస్తారో చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఎన్.ఎస్.పి మెయిన్ కెనాల్‌తోపాటుగా, మైనర్ కెనాల్స్‌కు సంబంధించిన ఆధునికీకరణ పనుల విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఖమ్మం, నల్గొండ జిల్లాలో ఉన్న ఎం.ఎల్.ఏ.లతో సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం)

**శ్రీ టి.హరీష్ రావు:-** అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆధునికీకరణ పనులు 2008 సంవత్సరంలో మంజూరైనప్పటికీ అప్పటి ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వేగవంతంగా పనులు చేయకపోవడం వల్ల కేవలం 33శాతం పనులు మాత్రమే 2014 వరకు పూర్తి కావడం జరిగింది. గౌరవ సభ్యులు వీరేశం గారు అడిగినట్లు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు రివ్యూ చేసి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లోని టెయిల్‌ఎండ్స్‌కు తప్పకుండా నీళ్లు పోవాల్సిన అవసరం ఉందన్నారు.

11.20 ఉ. ఈ ఆధునికీకరణ పనులను వేగవంతం చెయ్యాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. గత ప్రభుత్వాల హయాంలో కాలువల్లో నీళ్లు పారలేదు. తుమ్మల నాగేశ్వర రావు గారు, జగదీశ్‌రెడ్డి గారు, నేను రెండు రోజుల పాటూ నాగార్జునసాగర్ మొదలుకొని ఖమ్మం జిల్లా చిట్టచివరి కాలువ వరకూ వెళ్లి, అధికారులను ఆదేశించి, 90-95 శాతం పనులను పూర్తి చేయించడం జరిగింది. కేవలం 5-10 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. జూన్, 2018 నాటికి వంద శాతం పనులను పూర్తి చేయడం జరుగుతుంది. వేముల వీరేశం గారు, ఎంత పని జరిగింది, ఎంత డబ్బు ఖర్చు చేశారని అడిగారు. అప్పటి ప్రభుత్వం ఆరు సంవత్సరాల కాలంలో ఈ ఆధునికీకరణ పనుల కోసం మొత్తం రూ. 579 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాలలోనే రూ. 1258 కోట్లను ఆధునికీకరణ పనుల కోసం ఖర్చు చేయడం జరిగింది. దాదాపు 90-95 శాతం పనులు పూర్తయ్యాయి. వరల్డ్ బ్యాంక్ నిధుల ద్వారా ఈ ప్రాజెక్ట్ శాంక్షన్ అయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి భారతదేశంలో అమలుచేస్తున్న ప్రాజెక్టులలో, చివరి రేటింగ్‌లో నాగార్జునసాగర్ మోడ్రనైజేషన్ ప్రాజెక్ట్ ఉండేది. నల్గొండ, ఖమ్మం జిల్లాల రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడంతో, అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం వల్ల, ఈ దేశంలో వరల్డ్‌బ్యాంక్ అమలుచేస్తున్న ప్రాజెక్టులకు సంబంధించిన రేటింగ్‌లో, మొట్టమొదటి స్థానంలో ఈ ప్రాజెక్ట్ నిలబడింది. ఈ మధ్య కాలంలో రివ్యూ జరిగినప్పుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మా పనులు జరగలేదు, దీనిని ఎక్స్‌టెండ్ చేయమ్మని కోరింది. తెలంగాణ రాష్ట్రం పనులను పూర్తి చేసింది, కేవలం మీ నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కాలేదు కాబట్టి ఎక్స్‌టెండ్ చెయ్యము అని వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు చెప్పిన విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్ట్ ద్వారా జరిగే లాభాలేమిటని సభ్యులు అడిగారు. ఇరవై అయిదు శాతం గ్యాప్ ఆయకట్టును అయిదు శాతానికి తగ్గించాము, అంటే ముప్పై మూడు వేల ఎకరాలకు గ్యాప్ ఆయకట్టును తగ్గించాము. దాన్ని కూడా ఇంకా తగ్గించి, పూర్తి స్థాయి ఆయకట్టుకు నీళ్లు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాము. ఇంతకు ముందు ఒక ఎన్‌సీఎఫ్‌టీకి, 9.28 ఎకరాలకు నీళ్లు అందిస్తే, మోడ్రనైజేషన్ చేయడం ద్వారా ఒక ఎన్‌సీఎఫ్‌టీకి, పదమూడు ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతోంది. ఇంతకు ముందు నాగార్జునసాగర్ నుండి పాలేరుకు మూడు రోజులు పట్టేది. ఆధునికీకరణ జరిగిన తరువాత, రెండు రోజులలోనే నీరు పారడం జరుగుతోంది. జోన్ 2,3 లలో ఆధునికీకరణ పనులు, లిఫ్ట్‌ల గురించి సండ్ర వెంకట వీరయ్య గారు కూడా అడిగారు. ఖమ్మం జిల్లాలలోని లిఫ్ట్‌లకు సంబంధించిన ఆధునికీకరణ పనులను శాంక్షన్ చేశాము. దాదాపు డెబ్బై శాతం పనులు పూర్తయ్యాయి, మిగతా, ముప్పై శాతం పనులు వచ్చే రెండు మాసాలలో పూర్తి చేస్తాము. ఖమ్మం జిల్లాలోని ఆధునికీకరణ చేయవలసిన పనులను గుర్తించి, వాటిని చేస్తున్నాము. ఇంకా ఏమైనా పనులు మిగిలినట్లయితే, గౌరవసభ్యులతో మాట్లాడి, వారి నుండి రిప్రజెంటేషన్లు తీసుకొని చేస్తాము. ప్రాజెక్ట్ క్లోజ్ అయ్యింది కనుక, అవసరమైతే ముఖ్యమంత్రి గారి పర్మిషన్ తీసుకొని, రాష్ట్రప్రభుత్వ నిధులతో, అవసరమైన చోట చేపడతామని తెలియజేస్తున్నాను.

## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు జరిమానాలు

ప్రశ్న నెం. 6(2971)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసి, ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పుర), మహ్మద్ మొజాంఖాన్ (బహదూర్‌పుర), జాఫర్ హుస్సేన్ (నాంపల్లి), సయ్యద్ అహ్మద్‌పాషా ఖాద్రి (చార్మినార్), అహ్మద్‌బిన్ అబ్దుల్ బలాల (మలక్‌పేట), కౌసర్ మొయినుద్దీన్ (కార్వాన్):– గౌరవనీయులైన హోంశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) జీహెచ్‌ఎంసీ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ అనుదినం పెరుగుతుందన్న విషయం వాస్తవమేనా;

ఆ) జీహెచ్‌ఎంసీ ప్రాంతంలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనపై ప్రజల నుండి జరిమాన రూపంలో భారీ మొత్తాలను ట్రాఫిక్ పోలీసులు వసూలు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

హోంశాఖ మంత్రి (శ్రీ నాయని నర్సింహారెడ్డి):- అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI AKBARUDDIN OWAISI: - Madam, it is a very important question, which has been raised by our party and for this the Hon'ble Minister for Home has given a reply. The Hon'ble Minister for Home has accepted in his reply that the traffic in Greater Hyderabad is increasing day-by-day and for the second question where we have asked that the Traffic Police is collecting huge amounts towards penalty for violation of the traffic rules, the reply given is no. Madam, we all know that I have the details and the information was also sought under the RTI where I was informed that under the RTI, only in Hyderabad Commissionerate limits 9,000 to 10,000 traffic challans are being imposed and Rs.9 to Rs.10 lakh is being collected as challans exclusively in GHMC area. This is the information, which has been given and provided by the RTI. Madam, I fail to understand as to how the Hon'ble Minister for Home is saying that the Police are not collecting any challans in the second question. Madam, I would like to ask through you, the Hon'ble Minister for Home that what is the total number of vehicles and also the driving licences in the city of Hyderabad? How many traffic personnel are working in the City of Hyderabad? What is the exact requirement? Unless and until we know the actual requirement, we can't tackle this traffic congestion problem. This issue can't be denied and everywhere there is traffic jam. Apart from that, one more question I would like to ask the Hon'ble Minister for Home is that what is the first and foremost duty of the Traffic Personnel?

سب سے پہلے ٹرافک پولیس کا کام کیا ہے؟ ٹرافک کو monitor کرتا ہے، ٹرافک کو regularize کرتا ہے، اگر congestion ہے تو decongestion کرتا ہے، لیکن حیدرآباد شہر میں ہم جو دیکھتے ہیں، وہ یہ دیکھتے ہیں کہ ٹرافک پولیس ٹرافک کو monitor نہیں کرتی ہے، regulate نہیں کرتی ہے، traffic jams کو ختم نہیں کرتی ہے، ٹرافک پولیس والے اگر کچھ کرتے ہیں، تو صرف چالان کرتے ہیں۔ تو آخر یہ ٹرافک کو regulate کون کرے گا؟

I would also like to know from your kind self is what is the percentage of public transport system in the City of Hyderabad? This is a very important question.

**MADAM DEPUTY SPEAKER:-** Now, it is already 11-30 a.m. and the Question Hour is over. I know the importance of the Question Hour. Please, you (Sri Akbaruddin Owaisi) come in another form.

**SRI AKBARUDDIN OWAISI:-** Madam, with due respect to the Chair, please give me few more minutes. I will conclude. Because, it is a very important question. I would be very thankful to you, if you give me few more minutes.

**MADAM DEPUTY SPEAKER:-** Already, time is over. In the BAC, we have taken a decision to close the Question Hour sharp at 11-30 a.m.

**SRI AKBARUDDIN OWAISI:-** Madam, but, at the same time.

**MADAM DEPUTY SPEAKER:-** Please, you come in another form. I know the importance of this question. But, we have taken a decision in the BAC. That is the reason why, I am requesting you to come in another form. Now, the Question Hour is over.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం–1)

**2790-Q.-** Smt. Konda Surekha, Smt. Ajmeera Rekha and Smt. Bodiga Shobha:- Will the Minister for Medical & Health be pleased to

state:

a) whether it is a fact that deliveries in Government Hospitals have increased after launching of KCR Kit Scheme in the State;

b) if so, the district-wise details thereof; and

c) the measures taken to cater the current patient load?

**2790-A.-** Dr. C. Laxma Reddy, Minister for Medical & Health:- a) Yes Sir, It is true that the deliveries in Government Hospitals have increased about 30%, after launching of KCR Kit Scheme in the State.

b) The district wise delivery details are enclosed.

District wise deliveries from Jan, 17 to Aug, 17

| S.No | District | Jan, 2017 | Feb, 2017 | March, 2017 | April, 2017 | May, 2017 | June, 2017 | July, 2017 | August, 2017 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Adilabad | 696 | 617 | 832 | 722 | 834 | 891 | 862 | 1086 |
| 2 | Badradri-Kothagudem | 783 | 519 | 898 | 845 | 957 | 902 | 1048 | 1211 |
| 3 | Hyderabad | 4289 | 3940 | 4862 | 5141 | 4523 | 4381 | 6437 | 5029 |
| 4 | Jagityal | 417 | 356 | 298 | 524 | 593 | 583 | 725 | 772 |
| 5 | Jangoan | 133 | 157 | 129 | 185 | 192 | 141 | 263 | 15-Sep |
| 6 | Jayashankar-Bhupalpally | 219 | 208 | 220 | 316 | 409 | 337 | 424 | 11-Mar |
| 7 | Jogulamba-Gadwal | 277 | 319 | 238 | 329 | 385 | 506 | 497 | 28-Nov |
| 8 | Kamareddy | 546 | 492 | 614 | 711 | 679 | 708 | 804 | 862 |
| 9 | Karimnagar | 394 | 305 | 377 | 403 | 408 | 431 | 504 | 631 |
| 10 | Khammam | 418 | 360 | 566 | 645 | 645 | 642 | 656 | 753 |
| 11 | Komaram Bheem-Asifabad | 258 | 209 | 282 | 420 | 437 | 264 | 285 | 694 |
| 12 | Mahabubabad | 163 | 139 | 180 | 236 | 283 | 488 | 347 | 343 |
| 13 | Mahabubnagar | 883 | 898 | 908 | 894 | 1120 | 1319 | 1577 | 1590 |
| 14 | Mancherial | 280 | 275 | 238 | 392 | 432 | 459 | 487 | 487 |
| 15 | Medak | 327 | 290 | 345 | 333 | 372 | 404 | 496 | 466 |
| 16 | Medchal-Malkajgiri | 204 | 212 | 144 | 220 | 217 | 237 | 266 | 462 |
| 17 | Nagarkurnool | 298 | 331 | 260 | 396 | 412 | 437 | 491 | 495 |
| 18 | Nalgonda | 588 | 571 | 664 | 720 | 777 | 722 | 836 | 923 |
| 19 | Nirmal | 243 | 223 | 265 | 297 | 299 | 313 | 337 | 337 |
| 20 | Nizamabad | 1065 | 939 | 1010 | 1225 | 1305 | 1130 | 1376 | 1343 |
| 21 | Peddapalli | 223 | 232 | 204 | 310 | 359 | 363 | 422 | 532 |
| 22 | Rajanna-Siriciila | 167 | 197 | 113 | 235 | 304 | 257 | 435 | 307 |
| 23 | Ranga Reddy | 562 | 530 | 575 | 546 | 592 | 676 | 693 | 751 |
| 24 | Sanga Reddy | 1033 | 922 | 1222 | 1137 | 1186 | 1208 | 1505 | 1655 |
| 25 | Siddipet | 615 | 616 | 656 | 789 | 814 | 776 | 969 | 923 |
| 26 | Suryapet | 189 | 205 | 216 | 382 | 331 | 440 | 455 | 487 |
| 27 | Vikarabad | 491 | 450 | 472 | 458 | 518 | 668 | 914 | 685 |
| 28 | Wanaparthy | 194 | 224 | 135 | 306 | 333 | 436 | 439 | 492 |
| 29 | Warangal-Rural | 197 | 172 | 167 | 254 | 251 | 259 | 352 | 292 |
| 30 | Warangal-Urban | 1124 | 957 | 1202 | 1148 | 1236 | 1241 | 1341 | 1449 |
| 31 | Yadadri-Bhongir | 267 | 293 | 242 | 376 | 346 | 455 | 455 | 387 |
| | **State Total** | **17543** | **16158** | **18534** | **20895** | **21549** | **22074** | **26698** | **26837** |

c) To meet the pressure in the Government Hospitals, Government have taken steps for strengthening of Labour rooms & for providing the sufficient HR and for establishment of New MCH Centers wherever there is necessary.

**2691-Q.-** Sarvasri Anumula Revanth Reddy, Sandra Venkata Veeraiah, Ryaga Krishnaiah, Dr. Jetty Geetha, Sri Thatiparthi Jevan Reddy, Dr. G. Chinna Reddy, Sarvasri. Tammannagari Ram Mohan Reddy and S.A. Sampath Kumar:- Will the Minister for Prohibition and Excise be pleased to state:

a) the number of pubs and clubs existing in Hyderabad prior to 2nd June, 2014 and also as on September, 2017;

b) the details of main accused who are called for enquiry in drugs cases; and

c) the measures taken on permanent basis for prevention of drug usage?

**2691-A.-** Sri T. Padma Rao (Minister for Prohibition & Excise):- a) Sir, There were 16 Clubs in Hyderabad as on 2.6.2014 and as on 1.9.2017 there are 18 Clubs. There were 211 Bars in Hyderabad as on 2.6.2014 and as on 1.9.2017 there are 258 Bars.

b) 22 persons have been arrested and remanded. The investigation is under process.

c) The Government has taken various measures to control availability and use of drugs including:

1. Collection of intelligence and close watch over suspected people.

2.Creating awarness in educational institutions like, schools an colleges, universities.

3. Wide publicity through awarness - campaigns road shows, rallies, pledges, marathon runs, organizing skits and plays, discussions, public speeches by renowned people.

4. Posters and pamphlets in both English and Telugu to sensitise people.

5. Close coordination and sharing of Intelligence with various agencies like Narcotics Control Bureau (NCB), Directorate of Revenue Intelligence (DRI) and Telangana State Police etc. for detection and prevention of drug usage.

6. A Toll Free Number 24 Hours (1800 425 2523) has been set up to facilitate lodging of complaints information etc.

**2796-Q.-** Sarvasri Chinta Prabhakar, Rasamai Balakishan, Ajay Kumar Puvvada and Srinivas Goud, V. :- Will the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries be pleased to state:

a) whether it is a fact that the Governmet is encouraging Fish Culture on massive scale in the State; if so steps taken in this regard;

b) the system followed earlier and the changes made by the present Government for distribution of fish seeding in the State;

c) the number of seedings targeted to be distributed during this year and supplied till now?

**2796-A.-** Sri Talasani Srinivas Yadav (Minister for Animal Husbandry):- a) Yes Sir.

b) Statement is placed on the table of the Houes.

c) Statement is placed on the table of the Houes.

**2718-Q.-** Sarvasri Bhatti Vikramarka Mallu, Thatiparthi Jeevan Reddy, Dr. G. Chinna Reddy and Sri Thammannagari Ram Mohan Reddy:- Will the Minister for Irrigation be pleased to state:

a) whether it is a fact that the required 5.50 TMC of water has not been allocated to Bhakta Ramadasu Project in Khammam District; if so the reason there for;

b) the period in which Nagarjuna Sagar Left Canal was constructed;

c) whether it is a fact that motors which were fixed to the Indira Sagar Project during the previous Government have removed and fixed at Bhaktha Rama Dasu Project for lifting water from Paleru Reservoir;

d) whether it is also a fact that if the Devadula project is completed, the water can be provided to Paleru Reservoir without spending crores of rupees;

e) if so, the reason for delay in completion of Devadula Project?

**2796-A.-** Sri Thanneeru Harish Rao (Minister for Irrigation):- a) No Sir. The Government has allocated 5.5 TMC of water from Paleru reservoir vide G.O. Rt. No. 880, dt: 15.12.2015 to Bhaktha Ramadasu Lift Irrigation Scheme.

b) The Nagarjuna Sagar Left Canal was constructed during the period from 09.09.1959 to 04.08.1967.

c) No, Sir. Already procured but unused pumps/ motors pertaining to the work of Pump House No. 3 of Package No.1/2 of Indira Sagar Rudramkota Lift Irrigation Scheme (ISRLIS) which is foreclosed were utilized in Bhaktha Ramadasu Lift Irrigation Scheme.

d) No, Sir. There is no provision for supplying water to Palair Reservoir from Devadula Project.

MADAM DEPUTY SPEAKER:- All the remaining questions are deemed to have been answered. The Papers included in the agenda are deemed to have been laid and placed on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

1. "A copy of the Telangana Value Added Tax (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.2 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

2. A copy of the Telangana Prevention of Dangerous Activities of Bootleggers, Dacoits, Drug–Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.3 of 2017), as required under Article 213(2) of the Constitution of India.

3. A copy of the Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.1 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

4. A copy of the Telangana State Gaming (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.4 of 2017), as required under Article 213(2) of the Constitution of India along with ERRATA to the said Ordinance vide Memorandum No. 954 /TLSP/2017-1, dated 19.6.2017 published in Extraordinary Gazette No. 5 , dated 19.6.2017.

5. A copy of the Telangana Excise (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.5 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

6. A copy of the Telangana Gaming (Second Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.6 of 2017), as required under Article 213(2) of the Constitution of India.

7. A copy of the Telangana Road Development Corporation (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No. 7 of 2017), as required under Article 213(2) of the Constitution of India.

8. A copy of the Telangana Shops and Establishments (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No. 8 of 2017), as required under Article 213(2) of the Constitution of India.

9. A copy of the Notification issued in G.O.Ms.No. 120, Revenue (IA&LA) Department, dated 30.06.2017 published in Extraordinary Gazette Notification Mo. 23-A, dated 30.06.2017 as required under Section 111 of Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No. 30 of 2013)

10. A copy of the 16th Annual Report of Northern Power Distribution Company of Telangana Limited (TSNPDCL) for the year 2015-16 as required under Section 395 of the Companies Act, 2013.

11. A copy of the 1st Annual Report of Telangana State Technology Services Limited for the year 2015-2016 as required under Section 395 of the Companies Act, 2013.

12. A copy of G.O.Ms.No. No. 59, dated 05.08.2017, Panchayat Raj & Rural Development (Pts.II) Department published in Extraordinary Gazette Notification No. 60-A dated 05.08.2017 as required under Sub-section(4) of Section 268 of the Telangana State Panchayat Raj Act, 1994.

## సభా సమక్షంలో పెట్టబడిన పత్రములు

A Copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 26th October, 2017.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

**మేడమ్ డెప్యూటి స్పీకర్:-**

1. రైతుల సమస్యలను పరిష్కరించాలని శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడం జరిగింది.

2. ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల పంటను నష్టపోయిన రైతులను ఆదుకోవాలని శ్రీ జి. కిషన్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడం జరిగింది.

The House is adjourned to meet again at 10.00 A.M. on Monday, the 30th October, 2017.

(The House, then adjourned at 11.30 a.m. to meet again at 10.00 A.M. on Monday, the 30th October, 2017).

* * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**